నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
16 వ వసంతంలోకి





మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
శనివారం 27 మే 2023

### ఆడ మగ తేడా లేకుండా...

# మగవారి మైండ్ సెట్ మారాలి

- జండర్ తేడా లేకుండా ముందుకు వెళితే సమాజ శ్రేయస్సు ,దేశ అభివృద్ధి ఉన్నతంగా ఉంటుంది.
- మహిళలు ఎన్నో రంగాలలో ఉన్నత పదవుల్లో ఉన్నారు.

: అడిషనల్ డీసీపీ మహేందర్




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: సమాజంలో , పురుష, కుల, మత భేదాలకు అతీతంగా అందరూ సమానమేనని ప్రవర్తన కూడా అలానే ఉండాలని అడిషనల్ డి సి పి మహేందర్ అన్నారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజున షాప్ స్వార్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎస్సై లకు, సిఐ లకు జెండర్ సెన్సిటైజేషన్ పై ఒక రోజు నిర్వహించిన వర్క్ షాప్ కు హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల రక్షణకు రూపొందించిన అన్ని చట్టాలను గౌరవించడంతోపాటు ఇతరులు కూడా గౌరవించేలా శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు.బాధ్యతాయుతమైన పౌరునిగా మెలగడానికి మనిషికి ఉండవలసిన లక్షణాలు మానవత్వంగా మెలగడం నిజాయితీ నిష్పక్షపాతంగా క్రమశిక్షణ ఉంటూ అనుకున్న లక్ష్యాలు సాధించుకోవడం మంచి పనులు చేయడానికి మాత్రమే ముందుండడం ఇతరుల పట్ల గౌరవంగా ఉండడం నమ్మకాలను పెంపొందించుకోవడంలో ధైర్యంగా ఉండడం బాధ్యతాయుతమైన భావాలను కలిగి ఉండడం సమాజ కోసం పాటుపడే ఒక వ్యక్తి వ్యక్తిలా ఉండడం అంశాల గురించి వివరించారు.

వివరాలు 2లో

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు

## : జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి; తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అధికారులకు సూచించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి సమావేశం నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్యాచరణ మేరకు ఆయా కార్యక్రమాలు సజావుగా జరిగేలా రోజువారి కార్యక్రమాల నిర్వహణకు కమిటీలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఆయా కమిటీలు సమన్వయంతో కార్యక్రమాలు విజయవంతం అయ్యేలా పనిచేయాలని సూచించారు.జూన్ 2 న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగామంత్రివర్యులచే అమరవీరుల స్థూపం వద్ద నివాళుల అర్పణ, సమీకృత కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో జాతీయ పతాకావిష్కరణ చేసి దశాబ్ది ఉత్సవ సందేశం ఇస్తారని తెలిపారు.జూన్ 3న వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో తెలంగాణ రైతు దినోత్సవాన్ని నిర్వహించాలని, రైతు వేదికలను మామిడి తోరణాలు పువ్వులు సీరియల్ బల్బులతో అలంకరించాలని, అన్ని రైతు వేదికలలో క్లస్టర్ పరిధిలోని గ్రామాల రైతులతో సమావేశం నిర్వహించి, వరిపంట ముందస్తు సాగుపై చర్చ జరగాలని తెలిపారు.జూన్ 4 న "సురక్షా దినోత్సవం" జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహిస్తారని, జిల్లా కేంద్రంలో ర్యాలీలు అద్భుతమైన ప్రదర్శన జరుగుతుందని తెలిపారు.జూన్ 5న "తెలంగాణ విద్యుత్తు విజయోత్సవం" ను విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలలో రైతులు, వినియోగదారులు, విద్యుత్ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి విద్యుత్ రంగంలో సాధించిన గుణాత్మక మార్పును వివరించాలన్నారు. జూన్ 6న తెలంగాణ పారిశ్రామిక ప్రగతిఉత్సవం" ను పారిశ్రామిక వాడలు, ఐటీ కారిడార్లలో సభలు నిర్వహించాలని, టీఎస్ ఐపాస్ ,పరిశ్రమల స్థాపన, అనుమతులు సులభతరమైన విషయాలను తెలియజే యాలన్నారు.జూన్ 7వ తేదీన "సాగునీటి దినోత్సవం"గా జరపాలని, ప్రతి నియోజకవర్గంలో సభ నిర్వహించాలని, రైతులు, శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొనాలని, సాగునీటి రంగంలో సాధించిన రికార్డు స్థాయి ప్రగతిని వివరించాలని సూచించారు.

వివరాలు 2లో

# ప్రగతి పథంలో పల్లెలు

- గ్రామాల అభివృద్ధికి జివిఆర్ ఎంటర్ప్రైజెస్ చేయూత.ఎమ్మెల్యే
- పాశమైలారం గ్రామంలో 2 కోట్ల 70 లక్షల రూపాయల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం



వివరాలు 4లో

# వరి ధన్యం...
## కొనుగోలులో దోపిడీ..!

– రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాగయ్య



పెద్దశంకరంపేట: ప్రభుత్వం తరుపున ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరుతో దోపిడీ చేస్తున్నారని రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాగయ్య ఆరోపించారు. శుక్రవారం మండల పరిధిలోని బూర్గుపల్లిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో 40 కిలోల బస్తాకు 43 కిలోలు తూకం వేస్తున్నారన్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఐకెపి సిబ్బంది మిల్లర్లతో కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి రైతులు నష్టపోకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో రైతులు లక్ష్మన్, శంకర్, నర్సింలు, రాజు, ఆశోక్ తదితరులున్నారు.

## ఆడ మగ తేడా లేకుండా...

# మగవారి మైండ్ సెట్ మారాలి

*మొదటిపేజీ తరువాయి...*

మహిళలకు సంబంధించిన కేసులలో స్నేహిత, సఖీ, భరోసా సెంటర్ యొక్క సేవలు సద్వినియోగం చేసుకోవాలని, వారి ద్వారా కౌన్సిలింగ్ ఇప్పించాలని తెలిపారు. మహిళలు గృహహింసకు గురైతే, బయట వేధింపులకు గురైతే వెంటనే స్నేహిత కు సమాచారం అందించి కౌన్సెలింగ్ ద్వారా కాపురాలు నిలబెట్టవచ్చని తెలిపారు. స్నేహిత హెల్ప్ లైన్ నెంబర్ 9494639498 అధికారులందరూ అందుబాటులో ఉంచుకోవాలని మహిళలకు ఏవైనా సమస్యలు ఉంటే ఈ హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ ఫోన్ చేసి వారి సహాయం పొందవచ్చని తెలిపారు. ఆడ మగ అని తేడా లేకుండా సమానత్వంగా చూసినప్పుడే సమాజం, దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలిపారు దేశ అభివృద్ధికి ఇరువురు సమానంగా పనిచేస్తున్నారని సమాజంలో జెండర్ ఈక్వాలిటీ, ఈక్విటీ ఉండాలని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందని తెలిపారు. మహిళలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్వార్డ్ స్వచ్ఛంద సంస్థ సీఈవో శివకుమారి మాట్లాడుతూ ఆడ మగ వివక్ష లేకుండా పిల్లలను పెంచాలని, నేటి తరం లు అన్ని రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వాలు కూడా మహిళలకు ఎంతో తోడ్పడుతున్నాయని తెలిపారు. మనిషిపై నమ్మకం చాలా ముఖ్యమని సమాజంలో ఉన్న సామాజిక సామాజిక రుక్మతుల గురించి తెలిపారు. ఆడ మగ అని తేడా లేకుండా సమాజంలో సమన్యాయం ఉండాలని సమాజం అప్పుడే అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలిపారు మనిషిలో మార్పు చాలా ముఖ్యమన్నారు మైండ్ సెట్ మారితే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు. సెక్స్/ జెండర్ ఏ పదాల్లోకి వస్తాయో వివరించారు సెక్స్ ప్రకృతి మరియు సైన్స్ నుండి వచ్చిందని, జెండర్ సమాజం నుండి వచ్చిందని తెలిపారు. జెండర్ ఈక్వాలిటీ/ ఈక్విటీ గురించి ప్రతి ఒక్కరూ పాటుపడాలని తెలిపారు. జెండర్, ఈక్వాలిటీ/ జెండర్ రైట్ బేస్/ జెండర్ బేస్డ్ వైలేషన్/ గ్రూప్ ఎక్సర్సైజ్ డిస్కస్/ వైలేషన్స్, కౌన్సిలింగ్, సూటేబులిటీ/ డెవలప్మెంట్ గోల్స్, రోల్ అండ్ రెస్పాన్సిబిలిటీ ఆఫ్ పోలీస్ పర్సన్స్, తదితర అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బి. గిరిజాదేవి జెండర్ స్పెషలిస్ట్ డైరెక్టర్ సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్రీ (పిపిటి) పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎస్సైలకు సీఐలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ జానకిరామ్ రెడ్డి, దుబ్బాక సీఐ కృష్ణ, గజ్వేల్ ట్రాఫిక్ సిఐ తిరుపతి, సిసిఎస్ సీఐ సంజయ్, ఎస్బి ఇన్స్పెక్టర్ తిరుపతి, హుస్నాబాద్ సీఐ కిరణ్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ గురుస్వామి తో పాటు ఎస్సై లు ఉన్నారు.

# బిజెపితోనే సుస్థిర అభివృద్ధి సాధ్యం

**: పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షులు కోణం విఠల్**



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యమని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షులు కోణం విఠల్ అన్నారు.. శుక్రవారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు... ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో 9 సంవత్సరాల కాలంలో భారతదేశం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచిందన్నారు.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు బూత్ స్థాయి వరకు బిజెపి కార్యకర్తలు నాయకులు జన సంపర్క్ యోజన కార్యక్రమంలో భాగంగా బిజెపి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు.. తెలంగాణ లో ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులను మోసం చేస్తూ పాలన కొనసాగిస్తున్నారు అన్నారు.. ఇప్పటివరకు రైతులకు రుణమాఫీ చేయలేదని.. పంట నష్ట పరిహారం కూడా రైతులకు ఇవ్వలేదని విమర్శించారు.. వెంటనే ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు నష్టం పంట నష్ట పరిహారం కూడా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు... నిరుద్యోగులకు ఎన్నికల సమయంలో నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి నిరుద్యోగులను ముఖ్యమంత్రి కేసీఆర్ మోసగించారన్నారు.. నోటిఫికేషన్లు ఇవ్వకుండా నిరుద్యోగులను ఇబ్బందుల పాలు చేస్తున్నారని విమర్శించారు.. స్వరాష్ట్రలో ఎన్నో ఉద్యోగాలు వస్తాయని ఆశపడిన నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం నట్టేట ముంచిందన్నారు... ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని నోటిఫికేషన్లు విడుదల చేసి నిరుద్యోగ భృతి కూడా చెల్లించాలని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు బండల శ్రావణ్ కుమార్ మంగలి కృష్ణ.. బుగుడాల కృష్ణ దమ్ము సాయిలు.. నరేష్ సుధాకర్ కుమార్ సురేష్ సంగమేశ్వర్.. శ్రీను రాజు పటేల్ కిషన్ మాజీ ఎంపిటిసి స్వప్న శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...

## మున్నూరు కాపుల బోనాల కు హాజరుకావాలని ఎమ్మెల్సీ ఎమ్మెల్యేకు ఆహ్వానం



మెదక్ మేజర్ న్యూస్ : మెదక్ పట్టణంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో జూన్ 4న ఆదివారం గ్రామ దేవత శ్రీ మాత నల్లపోచమ్మ కు నిర్వహించే బోనాల ఉత్సవాలకు హాజరు కావాలని ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి లకు శుక్రవారం మెదక్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను శాలువా తో సన్మానించారు. కార్యక్రమంలోమున్నూరు కాపు జిల్లా అధ్యక్షులు బట్టి ఉదయ్, గట్టేష్, కామటి కృష్ణ, చంద్రశేఖర్, విజయ్, గంగులు, సుమన్, అవారి శేఖర్ , మహిపాల్ , శివ, నిఖిల్, తదితరులు ఉన్నారు.

# వీఓఎల సమస్యలను పరిష్కరించాలి




పెద్దశంకరంపేట(మెదక్): వీఓఎల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మండల వీఓఎల సంఘం అధ్యక్షురాలు రాజేశ్వరి అన్నారు. శుక్రవారం వీఓఎలు చేపట్టిన సమ్మె 40 రోజులకు చేరింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీఓఎలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రూ. 10 లక్షల సాధారణ భీమా, ఆరోగ్యభీమా సౌకర్యం, అర్హులైన వారికి సీసీలుగా ప్రమోషన్లు కల్పించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో వీఓఎలు రమ, స్వరూప, పుష్ప, విజయలక్ష్మి, శంకర్, నగేష్ తదితరులున్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు

*మొదటిపేజీ తరువాయి...*

జూన్ 8న "ఊరూరా చెరువుల పండుగ" నిర్వహించడం జరుగుతుందని, అన్ని గ్రామ పంచాయతీల కు చెరువును అనుసంధానం చేయాలని, గ్రామపంచాయతీలు నీటిపారుల శాఖ ఆధ్వర్యంలో గ్రామంలోని పెద్ద చెరువు వద్ద చెరువుల పండగ నిర్వహించాలని తెలిపారు. కట్టపై ఉన్న మైసమ్మ దేవత గుడిని లైట్లతో అలంకరించాలని, కట్ట మైసమ్మ పూజ, చెరువు నీటికి పూజ చేయాలని సూచించారు. జూన్ 9 న 'తెలంగాణసంక్షేమ సంబురాలు నిర్వహించాలని, నియోజకవర్గ స్థాయిలో సభలు నిర్వహించి, జిల్లాలో అమలైన అన్ని సంక్షేమ కార్యక్రమాల వివరాలు లబ్ధిదారుల సంఖ్య, ఇందుకోసం వెచ్చించిన నిధులు వంటి పూర్తి వివరాలు ప్రసంగాల ద్వారా తెలుపాలన్నారు. గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ కార్యక్రమం, గతంలో భూములు సేకరించిన చోట, అందుబాటులో ఉన్నచోట అర్హులైన పేదలకు ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం, వివిధ గ్రామీణ వృత్తి పనుల వారికి ఆర్థిక ప్రేరణ కింద లక్ష రూపాయల పంపిణీ పథకం ప్రారంభిస్తారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మంత్రి వర్యులు, సంబంధిత శాఖల అధికారులు, లబ్ధిదారులు పాల్గొంటారని తెలిపారు. జూన్ 10వ తేదీన "తెలంగాణ సుపరిపాలన దినోత్సవం" జిల్లా కేంద్రంలో నిర్వహిస్తారన్నారు. జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీలు, మండలాలు, మున్సిపాలిటీలు, రెవిన్యూ డివిజన్ ల వివరాలతో కరపత్రం తయారు చేసి పంపిణీ చేయాలన్నారు. జూన్ 11వ తేదీ "తెలంగాణ సాహిత్య దినోత్సవం"నాడు జిల్లా స్థాయిలో కవి సమ్మేళనం నిర్వహించాలని, తెలంగాణ అస్తిత్వం, తెలంగాణ సాధించిన ప్రగతి ప్రతిబింబించేలా కవితలు ఉండాలన్నారు. జూన్ 12వ తేదీ "తెలంగాణ రన్" ను అన్ని నియోజకవర్గ కేంద్రాలలో యువకులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో నిర్వహించాలన్నారుజూన్ 13 న "తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం" నాడు నియోజకవర్గం కేంద్రంలో మహిళా సదస్సు నిర్వహించాలన్నారు. జూన్ 14న "తెలంగాణ వైద్యారోగ్య దినోత్సవాన్ని నిర్వహించి, వైద్య ఆరోగ్య రంగంలో తెలంగాణ సాధించిన ప్రగతిని పేర్కొనాలని సూచించారు. జూన్ 15 న "తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం" నిర్వహించాలని, ప్రతి గ్రామ పంచాయతీ ముందు జాతీయ జెండా ఎగురవేయాలని తెలిపారు. జూన్ 16వ తేదీ 'తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవం" నిర్వహించి సపాయి కార్మికులను సన్మానించాలన్నారు. మున్సిపాలిటీల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగుర వేయాలన్నారు. జూన్ 17న 'తెలంగాణ గిరిజనోత్సవం"ను పురస్కరించుకుని జిల్లాలోని ఆయా గిరిజన గ్రామాల్లో సభలు నిర్వహించాలని, గిరిజన సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి వివరించాలన్నారు. జూన్ 18న "తెలంగాణ మంచి నీళ్ల పండుగ" కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రజా ప్రతినిధులు విద్యార్థులు పాత్రికేయులు వివిధ వర్గాల ప్రజలతో మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్స్, వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ల సందర్శన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. జూన్ 19న "తెలంగాణ హరితోత్సవం" నిర్వహించి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు ,పట్టణాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించాలన్నారు. జూన్ 20 న తెలంగాణ విద్యాదినోత్సవం'నిర్వహించి, అన్ని విద్యాసంస్థల్లో ఉదయం పతాక వందనం చేయాలని, తదనంతర సభలో విద్యారంగంలో తెలంగాణ సాధించిన విజయాలను పేర్కొనాలని, ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న మన ఊరు- మనబడి పాఠశాలలను ప్రారంభించడానికి ఏర్పాట్లు చేయాలన్నారు. జూన్ 21న ' తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం" నిర్వహించాలని, దేవాలయాలు, మసీదులు ,చర్చిలు, ఇతర ప్రార్థన మందిరాలకు అలంకరణ, ప్రముఖ క్షేత్రాల్లో ప్రత్యేక భక్తి సాంస్కృతిక కార్యక్రమాలు చేయాలని సూచించారు. జూన్ 22వ తేదీ "అమరుల సంస్మరణ" కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ,ఊరురా గ్రామపంచాయతీలు ఉదయం 11 గంటలకు సమావేశం కావాలని, అమరులకు శ్రద్ధాంజలి ఘటించి, మౌనం పాటించాలని, అమరుల సంస్కరణ తీర్మానం చేయాలన్నారు. కళాకారుల తో ర్యాలీ నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఆయా కార్యక్రమాల నిర్వహణ కమిటీల అధికారులందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డిఆర్ఓ నగేష్,జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల నుండి చివరి గింజ వరకు ప్రభుత్వం తీసుకుంటుంది

- జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ ఆదేశాల మేరకు
- పిఎసిఎస్ చైర్మన్ మెట్టుబాలకృష్ణారెడ్డి



తూప్రాన్ సూర్య మేజర్ న్యూస్ : తూప్రాన్ వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన, కొనుగోలు కేంద్రంలో పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో దగ్గరుండి రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని రైతులకు అండగా నిలిచిన, మెట్టు బాలకృష్ణారెడ్డి స్థానిక ఎమ్మార్వో జ్ఞానజ్యోతి కలిసి రైతుల బాధలను తెలుసుకొని లారీలను తెప్పించి కొనుగోలు కేంద్రాల నుంచి తరలిస్తున్నారు, ఈ సందర్భంగా మెట్టు బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం అంటే రైతు ప్రభుత్వం అని దేశంలో ఎక్కడలేని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఏకైక రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ప్రభుత్వపరంగా సంక్షేమ పథకాల అందుతున్నాయని, అలాగే రైతులు ఆదుకుంటుందని ఈ నెల 31 వరకు అన్ని కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని సేకరించి మిల్లులకు పంపిస్తామని రైతులు ఇబ్బందులు పడవద్దు, అని ఏమైనా ఇబ్బందులు ఉంటే తనకు ఫోన్ ద్వారా తెలియజేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్ల వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీహరి, ధర్మేందర్, అనిల్, బాలు, దత్తు, సొసైటీ సిబ్బంది రైతులు మహేష్, ఆంజనేయులు, గజ్జల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు,

# నూతనంగా నిర్మించిన ఆలయంలో పెద్దమ్మతల్లి విగ్ర ప్రతిష్టలు ఐదు రోజులపాటు ఘనంగా నిర్వహించారు



తూప్రాన్ సూర్య మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం ఘనపూర్,దమ్మకపల్లి గ్రామంలో గురువారం రాత్రి ఘనంగా అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు ప్రతి ఇంటి ముందు పచ్చటి పందిరి ప్రతి ఇంటికి ఆడపిల్లను పెంచుకొని భారీ ఎత్తున మండలంలోని ఘనపూర్ గ్రామంలోని అమ్మవారికి బోనాలను సమర్పించుకున్నారు అమ్మవారికి ప్రత్యేకంగా ఓడిబియ్యం మొక్కులు చెల్లించుకున్నారు నూతనంగా నిర్మించిన విగ్ర ప్రతిష్ట నిర్వహించిన అనంతరం అమ్మవారికి ఒడిబియ్యం బోనాలు సమర్పించారు శుక్రవారం ఉదయం పోతరాజులతోని అమ్మవారికి గావు రంగాలు నిర్వహించారు. మాజీ జెడ్పిటిసి సుమన విజయభాస్కర్ రెడ్డి పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట లకు మూడు రోజులు పాటు అన్నదాన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫారెస్ట్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, ఘనపూర్ గ్రామానికి చెందినఎమ్మార్వో రఘువీరారెడ్డి సుజాత లైటింగ్స్ అధినేత శివకుమార్, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు , ముదిరాజ్ సంగం నాయకులు పర్సనల్ సత్యనారాయణ, మల్ల పోయిన వెంకటేష్, సొల్లుగారి కిష్టయ్య, పసులకిష్టయ్య, మరి దుర్గయ్య, మన్నే ప్రభాకర్, వెంకటయ్య సిల్లం ముత్యాలు మన్నేసత్తయ్య మన్నె నగేష్ ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు

# కారు బస్సు ఢీకొని ఇద్దరు దుర్మరణం పలువురికి తీవ్ర గాయాలు







కొల్చారం సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన కొల్చారం జయనమందరం టెంపుల్ ఎదురుగా మెదక్ నుండి బస్సులు ఢీ కొట్టిన కారు హైదరాబాదు నుండి మెదక్ వైపు వస్తున్న కారు ఢీకొనడంతో కారులో ఉన్న నాగరాజుగౌడ్ 30 సంవత్సరాలు, హర్షిత 9 నెలలు దుర్మరణం చెందారు, మెదక్ నుండి జేబీఎస్ వెళ్తున్న పల్లె వెలుగు బస్సు లో ఉన్న పలువురికి తీవ్ర గాయాలయ్యాయి, పలువురి నిఏరియాహస్పటల్ కి తరలించారు, ఘటన స్థలానికి డిఎస్పీ సైదులు సిఐ విజయకుమార్ కొల్చారం ఎస్సై సారా శ్రీనివాస్ గౌడ్ పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు,

# సీఎం కప్ 2023 సత్తా చాటిన క్రీడా కారులకు సన్మానించిన ఎమ్మెల్యే



కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హార్ మండలం కృష్ణాపూర్ గ్రామానికి చెందిన క్రీడా కారులు సీఎం కప్ -2023 క్రీడలలో మంచి సత్తా చాటిన కిష్టాపూర్ గ్రామస్తులు గ్రామ సర్పంచ్ కిష్టారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో కోకో క్రీడలో జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్ర స్థాయిలో ఆడటానికి ఎన్నికైన క్రీడాకారులను ఘనంగా సన్మానించిన శాసన సభ్యులు మహా రెడ్డీ భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట జెడ్పీటీసీ నర్సింహ రెడ్డీ జెడ్పి కో ఆప్షన్ అలి గ్రామస్తులు పాల్గొన్నారు.



# వివాహానికి ఆర్థిక సాయం అందించిన జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్



జిన్నారం మేజర్ న్యూస్:దప్పు లక్ష్మీ వీరయ్య కూతురు ప్రవలిక వివాహానికి 5,000 రూపాయలు ఆర్థిక సాయం అందించిన ఎంపీపీ రవీందర్ గౌడ్.రవీందర్ గౌడ్ మాట్లాడుతూ జిన్నారం మండలంలో ఆడపడుచు వివాహాలకు తనకు తోచిన సహాయం చేస్తూ ఆడపడుచులకు ఎల్లవేళలా అండగా నిలబడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మ్యాధరి శంకరయ్య, గోకర్ వెంకటేష్, భాస్కర్ బండి రాందాస్, తోట సంజీవ,అశోక్ యాదవ్ యనగండ్ల నరేందర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రోస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ



మెదక్ మేజర్ న్యూస్ : గ్రోస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 34 కుటుంబాలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలో గ్రోస్ సంస్థ వ్యవస్థాపకుడు కీ. శే జెకబ్ చార్లెస్ వెస్లీ జయంతి ని పురస్కరించుకుని వారి కుటుంబ సభ్యులు 34 మంది నిరుపేదల కు నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్లు ఆ సంస్థ సెక్రటరీ జాయ్ ముర్రే పేర్కొన్నారు.

# 13వ వార్డులో శరవేగంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి

**మున్సిపల్ వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్**



తూప్రాన్ సూర్య మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని 13వ వార్డులో ప్రతి శుక్రవారం మంగళవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్ తెలిపారు స్పెషల్ డ్రైవ్ లో భాగంగా 13 వార్డులో మురికి కాలువలు చెట్ల మధ్యన పిచ్చి మొక్కలను శుభ్రపరిచారు అలాగే 13వ వార్డులో పావని హోటల్ నుండి హనుమాన్ టెంపుల్ వరకు 30 ఫీట్ల రోడ్డు వెడల్పు పరిశీలించారు అదేవిధంగా 13వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయ్యాయి ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ 13వ వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతున్నానని అలాగే ప్రతి వార్డులో మట్టి రోడ్డు కనిపియ్యకుండా సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ రోడ్డు పనులు 22 కోట్ల రూపాయల అందులో భాగంగానే అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి అలాగే 13వ వార్డులో చిన్నచిన్న కాలిని ఉన్నందున సిసి రోడ్లకు కొద్దిగా లేట్ అవుతుంది జూన్ మొదటి నుండి సిసి రోడ్డు 30 ఫీట్ల పావని హోటల్ నుంచి హనుమాన్ టెంపుల్ వరకు రోడ్డు వెడల్ పనులు మొదలవుతాయని తెలిపారు గతంలోని 30 ఫీట్లకు మార్కింగ్ వేయడం జరిగిందని త్వరలోనే రోడ్డు వెడల్పు పనులు కొనసాగుతాయని పేర్కొన్నారు 13వ వార్డును అన్ని వార్డుల కంటే ఆదర్శంగా ఉండాలని ఏకైక లక్ష్యమని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో 13వ వార్డు అధ్యక్షుడు సాకలి సిద్ధిరాములు, మాజీ వార్డ్ మెంబర్ వెంకటేష్, కాలనీవాసులు రాములు, అరకలి శ్రీనివాస్, మహేష్, మున్సిపల్ సిబ్బంది వినోద్ తో పాటు సఫాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కంటి వెలుగు కార్యక్రమం చారిత్రాత్మకం

**– మున్సిపల్ చైర్మన్ రాజమౌళి**



గజ్వేల్, మేజర్ న్యూస్; కంటి వెలుగు కార్యక్రమం చారిత్రాత్మకమని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ.రాజమౌళి అన్నారు.శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 18వ వార్డ్ లో స్థానిక జిడిఆర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ ఎన్సీ.రాజమౌళి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మానస పుత్రిక కంటి వెలుగు కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుందని దేశంలో ఎక్కడా లేనివిధంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకువచ్చి అంధత్వ నివారణ కోసం నిరుపేదల కళ్ళల్లో వెలుగులు నింపడానికి కంటి వెలుగు కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని అన్నారు.రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని 18 వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సీఎం కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని మండు వేసవిలో చెరువులు నిండుకుండల కళకళలాడుతు కాళేశ్వరం ప్రాజెక్టుతో నీటి గోస తీర్చిన ఘనత సీఎం కెసిఆర్ కే దక్కింది అని అన్నారు.సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాబోయే రోజుల్లో బి ఆర్ ఎస్ పార్టీ భారత దేశంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి ప్రజలకు సుపరిపాలన అందించడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యువజన అధ్యక్షులు ఎన్సీ.సంతోష్ గుప్తా,18వ వార్డ్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు గొంగల్ల శ్రీను,శ్రీధర్,అమరేందర్,కొమురవెల్లి ప్రవీణ్, రాజారాం, భాస్కర్,దాను, గోపాల్ రెడ్డి,విష్ణు దయానంద్,సంపత్,వినయ్,మెడికల్ ఆఫీసర్స్,మెప్మా సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో కార్యవర్గ సమావేశం

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజేశ్వరరావు దేశ్పాండే



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి అసెంబ్లీ భారతీయ జనత పార్టీ కార్యాలయంలో సంగారెడ్డి మండల అధ్యక్షులు పాపయ్య ఆధ్వర్యంలో గురువారం కార్య వర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్ రావు దేశ్ పాండే మాట్లాడుతూ. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడి 9 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఈనెల 30 నుండి మొదలుకొని జూన్ 30వ తేదీ వరకు నెల రోజులపాటు మహజన సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు ఎలాంటి సంక్షేమ పథకాలను అందించి ముందుకు తీసుకువెళ్తుంది అనే విషయాలను ప్రతి గడపకు తీసుకువెళ్ళాల్సిన బాధ్యత భారతీయ జనతా పార్టీ కార్యకర్తలపై ఉందని ప్రతి కార్యకర్త ఒక సైనికుడుగా పనిచేసే ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధిని ప్రజలందరికీ వివరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు వేణుమాధవ్,. శక్తి కేంద్రాల ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు..

# ప్రగతి పథంలో పల్లెలు

**గ్రామాల అభివృద్ధికి జీవిఆర్ ఎంటర్ప్రైజెస్ చేయూత.ఎమ్మెల్యే**
**పాశమైలారం గ్రామంలో 2 కోట్ల 70 లక్షల రూపాయల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం**



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; నియోజకవర్గంలోని గ్రామాలను ప్రభుత్వం అందించే నిధులతో పాటు సిఎస్ఆర్ నిధులతో ప్రగతికి ప్రతీకలుగా తీర్చిదిద్దుతున్నామని శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం పాశమైలారం గ్రామంలో జీవిఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో 2 కోట్ల 50 లక్షల రూపాయలతో పాశమైలారం నుండి నందిగామ మీదుగా క్యాసారం వరకు నిర్మించిన రోడ్డు, రిట్జ్ ఇండియా పరిశ్రమ సహకారంతో 5 లక్షల 25 వేల రూపాయలతో ఏర్పాటుచేసిన వీధి దీపాలు, 18 లక్షల రూపాయలతో నిర్మించిన బీటీ రోడ్డును స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో తీవ్ర వివక్షతకు, నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ ప్రాంతాలు. నేడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రగతికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కోట్ల రూపాయలు నిధులు వెచ్చిస్తున్నామని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు జాతీయస్థాయిలో గుర్తింపు పొందుతున్నాయని తెలిపారు. గ్రామాల మధ్య అంతర్గత రహదారులు, బ్రిడ్జిలు నిర్మించడ మూలంగా మెరుగైన రహదారి సౌకర్యం లభించడంతోపాటు శరవేగంగా అభివృద్ధి కొనసాగుతోందని అన్నారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములైనప్పుడే వాటికి సార్థకత చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జడ్పీటీసీ సుప్రజా వెంకట్ రెడ్డి, గ్రామ ఇన్చార్జి సర్పంచ్ మోటే కృష్ణ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు పాండు, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో హెల్మెట్ పై అవగాహన ర్యాలీ

**జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎస్పీ రమణ కుమార్**



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్.. సంగారెడ్డి పట్టణంలోని , హోప్ న్యూరో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో హెల్మెట్ అవగాహన ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. పోలీస్ మైదానం వద్ద ఎస్పి రమణ కుమార్ జెండా ఊపి అని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాలు దక్కించుకోవచ్చని చెప్పారు. హెల్మెట్ పై వాహనదారులకు అవగాహన కల్పించిందికే ఈ ర్యాలీ నిర్వహించినట్లు వివరించారు. పోలీస్ మైదానం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ జరిగింది. ప్రయాణికులకు హెల్మెట్లను పంపిణీ చేశారు.

## చింతా ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్డీవో



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ ను శుక్రవారం సంగారెడ్డి ఆర్డీఓ కలిసిన రవీందర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. డివిజన్ పరిధిలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆర్డీవోకు చింత ప్రభాకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, మాజీ సిడిసి చైర్మన్ విజేందర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి నర్సింలు, శ్రావణ్ రెడ్డి, జలేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్‌లో 11కెవి విద్యుత్ వైర్లు తెగిపడి వంద విద్యుత్ మీటర్లు దగ్ధం

- లక్షల్లో నష్టపోయిన వినియోగదారులు
- తొండల వల్లే జరిగిందంటున్న తప్పించుకున్న ట్రాన్స్కో అధికారులు
- ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నా ప్రజలు



మెదక్ మేజర్ న్యూస్: ఎక్కడైనాతొండలు,బల్లుల మూలంగా 11కెవి విద్యుత్ వైర్లు తెగిపడి వందల విద్యుత్ మీటర్లు దగ్ధం జరిగిందని విద్యుత్ అధికారులు చెప్పడం పై మెదక్ పట్టణం ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మెదక్ జిల్లా కేంద్రంలోని 13వ వార్డులో నల్ల పోచమ్మ కాలనిలో గురువారం రాత్రి సుమారు 9:30 గం. ల ప్రాంతంలో హీరో హోండా మోటార్ షోరూం ప్రాంతంలో ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగి 11కెవి విద్యుత్ వైర్లు తెగిపడడం తో సుమారు 100 విద్యుత్ మీటర్లు దగ్ధం అయ్యాయి. అంతే కాకుండాకాలనిలో ప్రతి ఇంట్లో గల టీవీ, ఫ్రిడ్జ్, తో పాటు ఆనేక గృహోపకరణాలు దగ్ధం కాగా సుమారు 50 లక్షల ఆస్తినష్టం జరిగిందని వినియోగదారుల పేర్కొన్నారు. ఈ సంఘటన పై శుక్రవారం విద్యుత్ కార్యలయం లో సుమారు30నుండి40 మంది వినియోగదారులు ఫిర్యాదు చేశారు.

ఈ విషయం పై ట్రాన్స్కో ఎడి వివరణ కోరగా ఆటో నగర్ లో ఈ సంఘటన జరిగింది వాస్తవమే అని తొండల వల్ల ఈ ప్రమాదం జరిగి ఉంటుందని భావిస్తున్నట్లు తెలపడం పై ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇలాంటి సంఘటన జరిగితే కోతుల వల్ల జరిగిందని చెప్పి తప్పించుకోవడం అలవాటుగా మారిపోయిందని అంటున్నారు. నష్టం వాటిల్లిన వినియోగదారుల కు దగ్ధమైన మీటర్లు అందిస్తామని తెలిపారు.

# 30లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

## మాజీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు కాలనీవాసులు సన్మానం.



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : సీఎం కేసీఆర్ ప్రత్యేక నిధులు రూ. 60 కోట్లతో సంగారెడ్డి మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందని టీఎస్. హెచ్. డి. సి చింత ప్రభాకర్ అన్నారు. శుక్రవారం సంగారెడ్డి పట్టణంలోని శాంతి నగర్ లో 27వ వార్డు కౌన్సిలర్ నక్క మంజులత నాగరాజ్ గౌడ్ అధ్వర్యంలో రూ. 30 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులను చింత ప్రభాకర్ ప్రారంభించారు. గత 20 సంవత్సరాలుగా వార్డులో ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేసిన చింత ప్రభాకర్ కు వార్డు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా కౌన్సిలర్ మంజులత మహారాజ్ గౌడ్ మాట్లాడుతూ . చింత ప్రభాకర్ ఆరోగ్యం సహకరించకపోయిన సంగారెడ్డి ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడుతున్న వ్యక్తి చింత ప్రభాకర్ అని తెలిపారు. . చింత ప్రభాకర్ ను ఏ శక్తులు ఏమి చేయలేవని చింత ప్రభాకర్ కు ప్రజల ఆదరణ ఉందని అన్నారు. కుల మతాలకు అతీతంగా చింత ప్రభాకర్ అభివృద్ధి పనులు చేస్తున్నారని చెప్పారు. హంగామా లేకుండా ప్రజల సమస్యను పరిష్కారానికి కృషి చేస్తున్న వ్యక్తి చింత ప్రభాకర్ అని తెలిపారు. పట్టణ అభివృద్ధికి సహకరించాలి కానీ తప్పుడు ప్రచారాలు చెయ్యొద్దు అని హెచ్చరించారు ఈ సందర్భంగా టి ఎస్ హెచ్ డి సి చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజలు ఎంచుకున్న పనులు పెట్టడం జరిగిందని . పనులు నాణ్యతతో జరగాలి అంటే ప్రజల భాగస్వామ్యం ఉండాలి అన్నారు. పట్టణ ప్రజల తరపున మంత్రి హరీష్ రావు, సీఎం కేసిఆర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నక్క మంజులత నాగరాజ్ గౌడ్, మాజీ సిడిసి ఛైర్మన్ విజేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి నర్సింలు, బీఆర్ఎస్ నాయకులు శేఖర్, జీవి శ్రీనివాస్, జలెందార్, వార్డు పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా అధికారులు

గజ్వేల్, మేజర్ న్యూస్; గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో పని చేస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ నేతృత్వంలో ఆర్డిఓ విజేందర్ రెడ్డి,జిల్లా పౌర సరఫరాల అధికారి బ్రహ్మ రావు,జిల్లా మేనేజర్ హరీష్ లు సందర్శించి పలు సూచనలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా అక్కడ ఉన్న రైతులతో కొనుగోలు జరుగుతున్న తీరును గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది.గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో దాదాపు 35 కొనుగోలు కేంద్రాలు ఉండగా రైతులు తెచ్చిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు తరలిస్తుండగా మిగతా ధాన్యాన్ని ఇంకా త్వరగా ఎటువంటి ట్రాన్స్పోర్ట్ సమస్య తలెత్తకుండా రైతులు తెచ్చిన ధాన్యాన్ని త్వరితగతిన తరలించేందుకు గాను వ్యవసాయ మార్కెట్ లోనే గోడౌన్ మరియు మూట్రాజు పల్లి సమీపంలోని ఒక గోడౌన్ ఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు.అదే విదంగా అహ్మదీపూర్ లోని స్థానికముగా ఉన్న గోడౌన్ లో కూడా ధాన్యాన్ని లోకల్ ట్రాన్స్పోర్ట్ ద్వారా త్వరగా తరలించేందుకుగాను అన్ని రకాలుగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.రైతులు పండించిన ధాన్యం మొత్తం ఒకేసారి కొనుగోలు కేంద్రాలకు చేరుకోవడంతో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా రైతుల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా ఆలోచించడం జరిగిందని అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రి హరీష్ రావులు నిరంతరం కొనుగోలు జరుగుతున్న తీరును సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరుగుతున్నదని వారి ఆదేశానుసారం చివరిగింజ వరకు పండించిన మొత్తం ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మాదాసు శ్రీనివాస్ అన్నారు.దయచేసి రైతులు ఎవ్వరు కూడా ఆధైర్యపడవద్దన్నారు.ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని ప్రభుత్వ అధికార యంత్రాంగం రైస్ మిల్లర్లకు తరలించడానికి అవసరమైన మేరకు లారీలు అందుబాటులోకి వచ్చేలా చూడటం జరుగుతుందని అన్నారు.పంపించిన ధాన్యాన్ని హమాలీల కొరత లేకుండా ధాన్యాన్ని త్వరగా ఆన్లోడ్ చేసుకోవలని విజ్ఞప్తి చేశారు.కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగుల కొరత లేకుండా నిరంతరము పర్యవేక్షణ చేస్తూ అవసరమైన వారికి నేరుగా గన్ని బ్యాగులు పంపించే విదంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.రైతులు కూడా ఓపికగా ఉండాలని మీరు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి లాభాలు పొందాలని విజ్ఞప్తి చేశారు.ధాన్యం తరలింపుకు మీ వంతుగా అధికారులకు సహకారాన్ని అందచేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా వారి వెంట మార్కెట్ సెక్రటరీ జాన్వెస్లీ సూపర్వైజర్ మహిపాల్,ఐకేపీ ప్యాక్స్ అధికారులు,రైతులు ఉన్నారు.



# అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

: బిసి సంక్షేమ అధికారి మురళి

సిద్దిపేట ప్రతినిది, మేజర్ న్యూస్ : జిల్లాకు చెందిన డిగ్రీ,బి ఈ డి పూర్తయిన నిరుద్యోగ యువతీ యువకులకు బీసీ స్టడీ సర్కిల్ సిద్దిపేట ఆధ్వర్యంలో నిర్వహించే గురుకుల టీచర్స్ ఉద్యోగానికి ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి మురళి శుక్రవారం రోజున ఒక ప్రకటనలో తెలియజేశారు. దరఖాస్తుదారులు తమ యొక్క యస్.యస్.సి , ఇంటర్, డిగ్రీ మరియు బిఈడి, కులం , ఆదాయం , ఆధార్ కార్డు మరియు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో బీసీ ఈ నెల 12నుంచి 28 వరకు ఆన్లైన్లో డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ టి ఎస్ బి సి స్టడీ సర్కిల్.సి జి జి.గౌట్.ఇన్ ద్వారా ఆన్ లైన్ దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. అభ్యర్థి యొక్క తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 5.00 లక్షలకు మించకూడదని అన్నారు. ఇంతకుముందు ఏదైనా ప్రభుత్వ స్టడీ సర్కిల్లో కోచింగ్ పొందినట్లయితే ఈ శిక్షణకు అనర్హులని తెలిపారు.శిక్షణ కాలంలో అభ్యర్థులకు స్టైపెండ్ మరియు స్టడీ మెటీరియల్ అందించబడుతుందని అన్నారు.ప్రభుత్వ జి ఓ ప్రకారం తీసుకోబడుతాయని అన్నారు. పూర్తి వివరాలకు 08457-224941,9966673095. నంబర్లను సంప్రదించాలని సూచించారు.ఓల్డ్ డీఈఓ ఆఫీస్ పక్కన, పోస్ట్ ఆఫీస్ వెనకాల నాసర్ పుర, నందు గల బిసి స్టడీ సర్కిల్ కార్యాలయం , సిద్దిపేట నందు ఆఫీసు వేళలో సంప్రదించాలన్నారు.

# గృహ కార్మికులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం




సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి లోని మెద్వన్ కార్యాలయంలో శుక్రవారం నాడు గృహ కార్మీకులకు చట్టాలపైనా అవగాహనా కారక్యమన్ని నిర్వహిన్చడం జరిగింది కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా సేకరేటరీ సీనియర్ సివిల్ జార్జి డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ జె. హనుమంత్ రావు మెద్వన్ సెక్రటరీ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హక్కు లు కాపాడు కోవాలి అంటే చుట్టాలపైనా అవాగహన ఉండాలి అందుకే ఈ కార్యక్రమని నిర్వహించడం జరిగింది అని చేప్పారు. ప్రతి ఇంట్లో ప్రతి ఒకరు కస్టపడి చదివితే సులువుగా ఉగ్గోగాలు చేసుకోవడానికి ఉంటుంది గృహ కార్మీకులకు తెలియ జేశారు అలాగే ఎవరు చేస్తున్న పని వారికీ గోపా ముక్యంగా ఇళ్లల్లో పని చేస్తున్న వారు చాల గొప్ప గృహ కార్మీకులను యజమాని నమ్ముతాడు నామీ పనిలో పెట్టుకుంటారు మీరు అందరు నమ్మకంతో పని చేస్తారు అందుకే మీరు చేస్తున్న పని చాల గొప్ప పని మీకు చాల సమస్యలు ఉంటాయి మీకు చట్ట ము అంటే అంటి ఈలాటివి తెలుసుకోవాలి అని మీ పిల్లలను మంచిగా చదివించండి వాళ్లకి పేద పేద స్కూల్స్ లో చదివితేనే చదువు అని కాకుండా ప్రభుత్ బడులు ఉన్నాయ్ వాటికో చదివించండి అని జేశారు. మెద్వన్ డైరెక్టర్ హో మధుసూదన్ రెడ్డి మాట్లాడుతు గృహ కార్మికులు అందరికి చట్టాలపైన అ వగాహన కలిగి ఉండాలని.సంగారెడ్డి మున్సిపాలిటీ పరిదిలో గృహకార్మికులకు యూనియన్ రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుంది, ప్రభుత్వ పథకం లు కూడా అందజేయడం జరుగుతుంది. ఇ కారక్యమం లో మేడ్వాన్ కోఆర్డినేటర్ స్వప్న,చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ ముహజీబ్,మేడావ్ సిబ్బంది, గృహ కార్మికులు(60 మంది సభ్యులు) తదితరులు పాల్గొన్నారు

# కాశీ విశ్వానాథ్ ఆలయ అభివృద్ధికి ఆర్థిక సహాయం



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం సైదాపూర్ తండా లోని కాశీ విశ్వనాథ ఆలయం అభివృద్ధికి పట్నం మాణిక్యం ఫౌండేషన్ ద్వారా రూ.50,000 రూపాయలు విరాళం అందించిన ఉమ్మడి మెదక్ డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం. ఈ కార్యక్రమం లో సంగారెడ్డి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 31వ తేదీన ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా బ్రాహ్మణ భవన ప్రారంభం

- గోపనపల్లిలో జరిగే బ్రాహ్మణ భవన ప్రారంభానికి వేలాదిగా బ్రాహ్మణులు తరలిరండి
- భారతీయ భాగ్యనగర అర్చక పురోహిత సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గట్టు శ్రీనివాసాచార్యులు



ఉప్పల్ మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేతుల మీదుగా ఈ నెల 31వ తేదీ గోపనపల్లిలో ఉదయం 11 గంటలకు ప్రారంభించబడే బ్రాహ్మణ భవనానికై యావత్తు బ్రాహ్మణ సంఘాలు, అర్చక ఉద్యోగులు వేలాదిగా తరలి రావాలని భారతీయ భాగ్యనగర అర్చక పురోహిత సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గట్టు శ్రీనివాసాచార్యులు విజ్ఞప్తి చేశారు. అర్చక ఉద్యోగుల కై దేవాదాయశాఖ విధులు నిర్వహిస్తున్న అందరికీ కూడా 577 జీ.వో. ప్రకారం 5625 మందికి 2017 సెప్టెంబర్ లో విడుదల చేస్తూ రెగ్యులరైజ్ చేయబడిన సంగతి మనకందరికి కూడా విదితమే, మన కుటుంబాల్లో వెలుగు నింపడమే కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎప్పుడో అర్చక వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డు ఏర్పరచడం జరిగిందని, వెల్ఫేర్ బోర్డు కాన్స్టిట్యూట్ చేసి పలు సంక్షేమ కార్యక్రమాల తీర్మానాలు చేయబడినవి. పుట్టుకలతో మొదలుకొని మనము దేహం వదిలే వరకు అన్ని రకాల స్కీమ్స్ ఉదాహరణకి ఉపనయనానికి, పెళ్లిళ్లకి, పిల్లల చదువులకి, గృహ నిర్మాణాలకి, రిటైర్మెంట్ బెని ఫిట్ గ్రాట్యుటీ, దేవాదాయ శాఖ ఉద్యోగి దురదృష్టవశాత్తు చనిపోతే స్మశాన ఖర్చులు, ఎక్స్గ్రేషియా ఇలాంటి ఎన్నో స్కీమ్స్ వెల్ఫేర్ బోర్డు వలన ఈరోజు పొందుటకు అర్హులైనము ధూప దీప నైవేద్యాలకి 6000 వరకు కూడా పెంపుదల చేయడము. అంతేకాక గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కూడా ధూప దీప నైవేద్యాల కు నోచుకుని ఆలయాలను కూడా జీ.వో. విడుదల చేయడం, యాదాద్రి, కొండగట్టు ఇలాంటి పుణ్యక్షేత్రాలు ఎన్నో పునరుద్ధరించడం వంటి ధార్మిక కార్యక్రమాలు చేపట్టిన మొట్టమొదటి వ్యక్తి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నిజమైన హిందూ వాది, నిఖార్సైనా హిందూ వాది అని భావిస్తాం మనం. మనం అంతేకాదు భారతదేశం ఏ ఇతర రాష్ట్రాల్లో కూడా అర్చక ఉద్యోగులకి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జీతభత్యాలు లేవని, తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే పొందుతున్నామని దృష్టిలో ఉంచి గతంలో జీ.వో. విడుదల చేసిన రోజున ప్రగతి భవన్ కై ఎలా తరలి వచ్చారో.. అదే మాదిరిగా మనమంతా కృతజ్ఞతలు చాటుకోవడానికి రావాలని గట్టు శ్రీనివాసాచార్యులు విజ్ఞప్తి చేశారు.

# హైదరాబాద్‌కు తిరిగి వస్తున్న ఫార్మాలిటికా 2023

జూబ్లీహిల్స్,(మేజర్ న్యూస్): ఫార్మాస్యూటికల్ పరిశ్రమలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఫార్మాలిటికా ఎక్స్పో 9వ ఎడిషన్ జూన్ 1వ తేదీ నుండి జూన్ 3వ తేదీ వరకు హైదరాబాద్లోని హైటెక్స్లో జరుగనుంది. భారతదేశంలో ఇన్ఫార్మా మార్కెట్స్ నిర్వహించబడుతున్న ఫార్మాలిటికా భారతదేశం యొక్క అభివృద్ధి చెందుతున్న ఔషధ పరిశ్రమలో తాజా పురోగతులు, అవకాశాలను అన్వేషించడానికి పరిశ్రమ నాయకులు, ఆవిష్కర్తలు మరియు వాటాదారులను ఒకచోట చేర్చుతుంది. ఈ ఎక్స్పో లో 150కి పైగా ప్రముఖ కంపెనీలు, 300+ టాప్-లైన్ బ్రాండ్లు పాల్గొననున్నాయి . మూడు రోజుల ఎక్స్పో ఫార్మా కమ్యూనిటీని 16 దేశాలు, 21 భారతీయ రాష్ట్రాల నుండి దేశీయ మరియు అంతర్జాతీయ సందర్శకుల ను కలిసే వీలు కల్పిస్తుంది. ఈ ఎక్స్పో 2023కి ప్రముఖ ప్రభుత్వ సంస్థ ఇన్వెస్ట్ తెలంగాణ మరియు బల్క్ డ్రగ్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, కర్ణాటక డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ వంటి సంఘాలు మద్దతునిస్తున్నాయి. ఫార్మాలిటికా 2023 గురించి ఇన్ఫార్మా మార్కెట్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ యోగేష్ ముద్రాస్ మాట్లాడుతూ పూర్తి స్థాయి ఫార్మాస్యూటికల్ ఎకోసిస్టమ్ మరియు పరిశ్రమ వాటాదారులను ఒకచోట చేర్చే ఫార్మాలిటికా ఎక్స్పో యొక్క 9వ ఎడిషన్ను ప్రకటించినందుకు మేము సంతోషిస్తున్నాము. ఈ ప్రదర్శనకు కీలకమైన ప్రభుత్వ సంస్థ, ఇన్వెస్ట్ తెలంగాణ, మద్దతు ఉంది.

# అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి : కార్పొరేటర్ శ్రీనివాసరావు

హైదర్ నగర్ మేజర్ న్యూస్, డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు.హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నందమూరి నగర్ లో చేపడుతున్న యూజీడీ పైప్ లైన్ నిర్మాణ పనులను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ హైదర్ నగర్ డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని తెలిపారు. యూజీడీ పైప్ లైన్, స్ట్రామ్ వాటర్ డ్రైన్ (వరద నీటి కాలువ), సీసీ రోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని , నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని అన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులకు సూచించారు. డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఈఈ గోవర్ధన్, ఏఈ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహాదేవ్ డివిజన్



ఉపాధ్యక్షుడు పోతుల రాజేందర్, కాలనీ వాసులు ప్రసాద్, అంజయ్య, కోటి రెడ్డి, రామ్ మోహన్, శ్రీనివాస రావు కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందాలి : మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ నేతృత్వంలో ప్రజల అభ్యున్నతి కోసం ప్రవేశపెడుతున్న పలు సంక్షేమ అభివృద్ధి ఫలాలను ప్రజల చెంతకు చేర్చి వారి మన్ననలు పొందాలని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం యువ నాయకులు సతీష్ తన పుట్టిన రోజు సందర్భంగా మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసి, వారి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా మేయర్ దంపతులు సతీష్ ను శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, యువ నాయకులు, ముఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశంలో 600 కళాశాలలు, విశ్వవిద్యాలయాలతో వ్యూహాత్మక ఎంఓయుల ద్వారా విద్యను విప్లవాత్మీకరిస్తున్న ఎక్సెల్ఆర్



జూబ్లీహిల్స్,(మేజర్ న్యూస్): ఎడ్ టెక్ పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న ఎక్సెల్ఆర్, విద్యారంగం, పరిశ్రమల మధ్య నైపుణ్యం అంతరాన్ని పూరించటం ద్వారా భారతదేశంలోని విద్యారంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకుని వస్తుంది. విద్యార్థులను సరికొత్త సాంకేతికతలతో సన్నద్ధం చేయాలనే దృఢ సంకల్పం తో, ఎక్సెల్ఆర్ డాటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ , మెషిన్ లెర్నింగ్ వంటి అత్యాధునిక కోర్సులను ఇంజినీరింగ్ విద్యార్థుల పాఠ్యాంశాల్లోకి ప్రవేశపెట్టింది. ఒక ముఖ్యమైన చర్యగా, ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐసీటీఈ) ఈ అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను కోర్సు పాఠ్యాంశాల్లోకి చేర్చడం ద్వారా ప్రగతిశీల అడుగు వేసింది. ఈ ముందు చూపు ఆలోచన ల కార్యక్రమం ఇంజినీరింగ్ విద్యార్థులు వేగంగా అభివృద్ధి చెందుతున్న జాబ్ మార్కెట్లో రాణించడానికి అవసరమైన జ్ఞానం మరియు నైపుణ్యాలను కలిగి ఉన్నారని నిర్ధారిస్తుంది. ఒక ప్రధాన ఎడ్ టెక్ ప్లేయర్గా, భారతదేశం అంతటా 600 పైగా కళాశాలలు, విశ్వవిద్యాలయాలతో మెమోరాండమ్స్ ఆఫ్ అండర్స్టాండింగ్ పై ఎక్సెల్ఆర్ సంతకం చేసింది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యాలు ఎక్సెల్ఆర్ విద్యార్థులు మరియు ఫ్యాకల్టీ సభ్యుల కోసం తాజా సాంకేతికతలపై ఉచిత శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడానికి అనుమతిస్తాయి. ఈ ఉచిత కోర్సుల కోసం 2.8 లక్షల మంది విద్యార్థులు మరియు అధ్యాపకులు ఇప్పటికే నమోదు చేసుకున్నారు, ఇది పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన విద్య కోసం పున్న అధిక డిమాండ్ను ప్రదర్శిస్తోంది. అదనంగా, ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్)తో కలిసి ఈ గౌరవప్రదమైన సంస్థల ద్వారా విద్యార్థులకు మరియు అధ్యాపకులకు ప్రత్యేక శిక్షణను ఎక్సెల్ఆర్ అందిస్తోంది.

# పెరేడ్‌గ్రౌండ్స్‌లో జరిగే యోగా మహోత్సవాన్ని జయప్రదం చేయండి

## -నియోజకవర్గ ప్రజలకు జూబ్లీహిల్స్ బీజేపీ శ్రేణుల పిలుపు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వచ్చేనెల 21న జరుగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని అందులో భాగంగా ఈనెల 27న సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్లో నిర్వహిస్తున్న యోగా మహోత్సవాన్ని జయప్రదం చేయాలని జూబ్లీహిల్స్ బీజేపీ శ్రేణులు నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చాయి. ఇందులో భాగంగా నియోజకవర్గం పరిధిలోని వెంగళరావునగర్ డివిజన్ కృష్ణకాంత్ పార్కులో శుక్రవారం పార్కుకు వచ్చిన వాకర్స్‌కి, యోగా సభ్యులకు ఇందుకు సంబంధించిన కరపత్రాలను వారు అందజేశారు. సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్లో కేంద్ర పర్యాటక శాఖా మంత్రి జి.కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరగబోయే యోగా మహోత్సవానికి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని, అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ఇంకో 25 రోజులు మాత్రమే ఉందని, నేటి నుండి ఇక కౌంట్‌డౌన్ ప్రారంభమవుతుందని, ఈ సందర్భంగా వారికి బీజేపీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఇంచార్జి లంకాల దీపక్‌రెడ్డి, పార్టీ నాయకులు బాల ప్రకాష్, కుంబాల గంగరాజు, అనంతలక్ష్మి, బరిగెల జ్ఞానేశ్వర్, బడుగు సతీష్, విజయ్‌కుమార్, నర్మద, అల్లం సంగీత, అల్లం ఈశ్వర్, గణేష్, రాజేష్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందజేత

ఉప్పల్ మేజర్ న్యూస్ : ఉప్పల్ భరత్ నగర్ కాలనీకి చెందిన తుంకుంట మధు ముదిరాజ్ గుండెపోటుతో అకాల మరణం చెందిన విషయం తెలుసుకొని బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు పోగులు దయాకర్ రెడ్డి గారు వారి కుటుంబాన్ని పరామర్శించి 10,000/- (పది వేల రూపాయలు) ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ వారి పిల్లలకు ఎలాంటి చదువు విషయంలో అవసరం ఉంటే బండారు లక్ష్మారెడ్డి సహాయం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లి నాగరాజు ముదిరాజు , బింగి భరత్ గౌడ్, పంగ రాజేశ్వర్ రెడ్డి, రాజవర్ధన్ గుప్తా, భుజేందర్ గౌడ్, జ్ఞానేశ్వర్ గౌడ్, బోరంపేట రవి ముదిరాజ్,భరత్ రెడ్డి, పరశురాం రెడ్డి, సల్ల శ్రీకాంత్ రెడ్డి,పొగాకు హరి తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

- బీజేపీతోనే మార్పు తథ్యం
- జీహెచ్ ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి
- మన్సూరాబాద్ డివిజన్ పార్టీ కార్యాలయంలో బీజేపీ విస్తృతస్థాయి సమావేశం





హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రతి కార్యకర్త పార్టీ కోసం సైనికుడిలా పని చేయాలని, బీజేపీతో రాష్ట్రంలో మార్పు తథ్యం అని జీహెచ్ ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి అన్నారు. శుక్రవారం మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ గారి కార్యాలయంలో స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి అధ్యక్షతన డివిజన్ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర ఓబీసీ నాయకులు కటకం నర్సింగ్ రావు, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు రుద్ర శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 9 సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాల వలన దేశంలో మార్పులు, అభివృద్ధి, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను, రాష్ట్రం ప్రభుత్వం వైఫల్యాల పై చేస్తున్న పోరాటాన్ని ప్రజల్లోకి తీసుకపోయే విధంగా ప్రతి బీజేపీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని సూచించారు. డివిజన్ కార్యకర్తలకు ఉన్న సమస్యలను, కాలనీలలో ఉన్న సమస్యలపై ముందస్తు ప్రణాళికతో కార్యాచరణ చేద్దామన్నారు. బీఆర్ఎస్ నాయకులు అధికార దుర్వినియోగం చేస్తూ, అధికారులను భయభ్రాంతులకు గురిచేస్తూ డివిజన్లోని అభివృద్ధి పనులను గుప్పెట్లో పెట్టుకొని నియంత పోకడలను డివిజన్లో ప్రదర్శిస్తున్నారు. ప్రజలందరూ వారు చేస్తున్న వికృత చేతలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు. మనం చేస్తున్న అభివృద్ధి పై చేస్తున్న తప్పుడు సమాచారాలు అరికట్టాలని, రాబోయే రోజుల్లో డివిజన్ను బీజేపీ పార్టీ కంచుకోటగా చేస్తామన్నారు. డివిజన్ పరిధిలో ఉన్న కార్యకర్తలందరూ ప్రతి కార్యక్రమంలో పాలు పంచుకుంటూ పార్టీ యొక్క పటిష్టతను ముందుకు తీసుకెళుతున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు, సీనియర్ నాయకులు, మహిళా మోర్చా నాయకులు, వివిధ మోర్చా నాయకులు, వివిధ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వైదేహినగర్‌లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు ప్రారంభం

### పనులను పరిశీలించిన అరవింద్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ నార్త్ కాలనీలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సహకారంతో హెచ్ఎమ్‌డిఎ నిధుల నుండి స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం 14 లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయి. ఇట్టి పనులు ప్రారంభం కావడంతో హెచ్ఎమ్‌డిఎ ఎఇ జీవన్, ఎఫ్-యుఎఫ్ నిజాముద్దిన్‌లతో కలిసి బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైదేహినగర్ నార్త్ కాలనీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు, బిఆర్ఎస్ నాయకులు రమేష్‌నాయుడు, యూత్ నాయకులు తుమ్మలపల్లి చరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ సిబ్బంది



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ఆర్టీసీ సిబ్బంది నిజాయితీ చాటుకున్నారు. గురువారం ఉదయం ఓ ప్రయాణికుడు హయత్ నగర్ డిపోకు చెందిన సికింద్రాబాద్ లో వనస్థలి పురం పనామా ఎక్కి సికింద్రాబాద్ పరాడైజ్ వద్ద దిగాడు. అదే బస్సులో తన విలువైన వస్తువులు, డబ్బులతో కూడిన బ్యాగును బస్సులో మరిచిపోయి వెళ్లడంతో ఆ బ్యాగును బస్సులో ఉన్న ఓ యువకుడు రాధిక అనే కండాక్టర్కు ఇవ్వడంతో డ్రైవర్ కు చెప్పి అతడి వద్ద ఉంచింది. బాధితుడు జూబ్లీ బస్ స్టేషన్ కి వెళ్లి హయత్ నగర్ డిపో మేనేజర్ కు ఫోన్ చేసి చెప్పగా, ఆయన అతడికి ధైర్యం చెబుతూ బస్సులో మీ బ్యాగు ఉంటే తమ సిబ్బంది తీసి పెడతారని, మీరు ఇక్కడకు వచ్చి తీసుకోవలసిందిగా సూచించారు. డిపో మేనేజర్ వెంటనే బస్సు సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో హయత్ నగర్ డిపోకు వచ్చిన బస్సులో బాధితుడి బ్యాగు ఉందని కండక్టర్ రాధిక, డ్రైవర్ తీసుకువెళ్లి మేనేజర్కు అప్పగించారు. ఆయన శుక్రవారం ఉదయం బాధితుడి ఎవిఎన్ రెడ్డికి అందజేశారు. నీతి, నిజాయితీకి మారుపేరు ఆర్టీసీ ఇబ్బంది అని డిపో మేనేజర్ డ్రైవర్, కండకర్లను అభినందించారు. బ్యాగు తీసుకున్న బాధితుడు తన బ్యాగులోని వస్తువులు, డబ్బులు అన్నీ ఉన్నాయని సంతోషం వ్యక్తం చేస్తూ డిపో మేనేజర్, కండక్టర్ కు చెరో రూ.5 వేలను బహుమతిగా అందజేశారు. అనంతరం తెలంగాణ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్, అధికారులు రఘు, శంకర్, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ.. మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయం..

### ఫతే నగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్





కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కాలనీల్లో మౌలిక వసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్, ఫతే నగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు ఆదేశాల మేరకు చేపట్టిన పాదయాత్ర కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ నేతృత్వంలో అన్ని విభాగాల అధికారులతో కలిసి శుక్రవారం ఆల్విన్ కాలనీ అనుబంధ బస్తీ, స్టాండర్డ్ గ్రామర్ స్కూల్, పైప్లైన్ రోడ్ లో కొనసాగింది. పాదయాత్రలో స్థానికుల నుండి అనుహ్య స్పందన లభించింది. జరిగిన అభివృద్ధి పనుల పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సతీష్ గౌడ్ ను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఎన్నడూ జరగని విధంగా అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు సహాయ సహకారాలతో డివిజన్ కార్పొరేటర్ చేపట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు తెలిపారు. పాదయాత్రలో భాగంగా కార్పొరేటర్ అధికారుల సమక్షంలో స్థానికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానికులు మాట్లాడుతూ రోడ్లు, డ్రైనేజీ మంచినీటి సమస్య పరిష్కరించబడ్డాయని, ఇప్పుడు డ్రైనేజీ సిల్ట్ ఒకటే సమస్యగా ఉందన్నారు. నూతనంగా 60లక్షల నిధులతో చేపట్టిన యుజిడిలైన్ కు మంచినీటి లైన్ అడ్డువస్తుందని పేర్కొన్నారు. కాబట్టి యుజిడిలైన్ మార్చాలని కోరారు. కార్పొరేటర్ వెంటనే సంబంధిత అధికారులను పిలిపించి పనులను పర్యవేక్షించి తగిన ప్రత్యామ్నాయం చూపాలన్నారు. డ్రైనేజీ సిల్ట్ పై స్పందించిన కార్పొరేటర్ స్థానిక ప్రజలు ఇబ్బంది పడకుండా సత్వర పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం,శంశీర్, ఏఈ పవన్, సతయ్య గౌడ్, రాజు, గోపాల్, కాశీనాథగుప్త, ప్రసాద్ గుప్త, వెంకటేష్ యాదవ్, శివరాం పాల్గొన్నారు.

## ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూలో ముగిసిన సమ్మర్ క్యాంప్



హిమాయత్‌నగర్, మే 26 (మేజర్ న్యూస్) : ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హైస్కూల్లో నిర్వహించే నేల రోజుల ఐదు వారాల వేసవి శిభిరం శుక్రవారం ముగియనున్నట్లు స్కూల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రాజ్‌కుమార్ తెలిపారు. గ్రేడ్ నర్సరీ నుంచి 6వ తరగతి విద్యార్థులు యోగ, జిమ్నాస్టిక్స్, డ్యాన్స్, సంగీతం, తోలు బొమ్మలాట వంటి అనేక కార్యకలాపాలను నేర్చుకున్నట్టు తెలిపారు. కళ, క్రాఫ్ట్, అవుట్‌డోర్, ఇండోర్ గేమ్స్‌లో చిన్నారులు పాల్గొన్నట్టు చెప్పారు. పాఠ్యాంశాల్లో అంతర్భాగంగా లలిత కళలను ప్రోత్సహించడంలో పాఠశాల చేస్తున్న కృషిని కరస్పాండెంట్ కట్ట ప్రభాకర్ అభినందించారు. విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి ప్రోత్సహించినట్లు తెలిపారు. పనితీరులను మెరుగు పర్చుకోవడంలో నిబద్దత, అంకితభావం ప్రదర్శించిన విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. పంట పొలాల్లో ఉండటం, స్నేహితులను కలవడం, యోగాభ్యాసం చేయడం, వారి ఫిట్‌నెస్ వంటి వాటిలో ఉత్సాహంగా పాల్గొన్నట్లు చెప్పారు. ఈ శిభిరంలో సిబిఎస్ఇ ప్రిన్సిపాల్ రామాంజుల, ఇవైపి ప్రిన్సిపాల్ పాతిమ కాజిమ్, ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### ఫతే నగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటోన్న ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం ఫతే నగర్ డివిజన్ పరిధిలోని శివశంకర్ నగర్ లో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని పేదలకు ఉచితంగా వైద్య సేవలందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని మల్లారెడ్డి హాస్పిటల్ వారి సహాయ సహకారాలతో ప్రతి శుక్రవారం డివిజన్ పరదిలో ఏర్పాటు చేయనున్నట్టు కార్పొరేటర్ తెలిపారు. ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ స్థానిక ప్రజలకు సూచించారు. ఉచిత వైద్య శిబిరంలో షుగర్, బీపీ,పంటి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి హాస్పిటల్ ప్రతినిధి డా. రవి కుమార్, స్థానికులు బస్వరజ్, శ్రీను, విజయ్, అశోక్, బాబీ, నగేష్ పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధికి బాధ్యతతో కృషి చేయండి : నర్సారెడ్డి భూపతిరెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ :శ్రీ భ్రమరాంభ మల్లికార్జున స్వామి ఆలయ దేవస్థాన నూతన కమిటీ సభ్యులు దేవాలయ అభివృద్ధికి బాధ్యతతో కృషి చేయాలని, పండుగ పర్వదినాలను వైభవంగా నిర్వహిస్తూ, ఆలయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని నర్సారెడ్డి భూపతిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ, బౌరంపేట్ లోని శ్రీ భ్రమరాంభ మల్లికార్జున స్వామి ఆలయ దేవస్థాన నూతన కమిటీ సభ్యులు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, బౌరంపేట్ మాజీ సర్పంచ్ మిద్దెల యాదిరెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బి.నాగరాజు, శంకరప్ప, కోశాధికారి వి.ప్రశాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏం.శేఖర్, కల్చరల్ సెక్రెటరీ ఆ.నర్సింగ్ రావు, సలహాదారులు రంగం సేట్, రామచంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

